# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 05 జులై, 2024 | పేజీలు : 6


## 5న జరిగే కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయండి

### వామపక్ష పార్టీల నాయకుల పిలుపు



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకంగా అన్ని వామపక్ష పార్టీల ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో జరిగే కలెక్టరేట్ ముట్టడికి అన్ని వామపక్ష ప్రజాసంఘాల నాయకులు హాజరు కావాలని పిలుపునివ్వడం జరిగింది సింగరేణి ప్రాంతంలో వచ్చే బొగ్గు బావలను వేలం వేయకుండా సింగరేణి కంపెనీ కేటాయించాలని జూలై 5న కలెక్టరేట్ ముట్టడితోపాటు జులై 6 నుండి 12వ తేదీ వరకు అనేక నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో బొగ్గు గనుల వేలం ఎన్డీఏ ప్రభుత్వం విరమించుకునేంతవరకు పోరాటం కొనసాగుతుందని వక్తలు తెలిపారు. ఈ సమావేశంలో వామపక్ష పార్టీల నాయకులు సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, సిపిఎం ఎర్రవెల్లి ముత్యంరావు ,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కే విశ్వనాథ్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బి అశోక్ , దుర్గయ్య , కే కనకరాజ్ తాళ్లపల్లి మల్లయ్య మాటెటీ శంకర్, ఆసాల రమ, మార్కపురి సూర్య, దుర్గయ్య శనగరపు చంద్రశేఖర్, బి.కనకన్న, అబ్దుల్ కరీం, మెర్గు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య

# త్యాగం చిరస్మరణీయం



### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** తెలంగాణ స్వయం పాలన ఆకాంక్షలకు ఊపురీలూదిన సాయుధ కాలపు తొలి అమర వీరుడు దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. గురువారం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతిని పురస్కరించుకుని కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంధర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి తరతరాలుగా గుర్తుండిపోతుందని తెలిపారు. ఉమ్మడి వరంగల జిల్లాలోని కడివెండి గ్రామంలో ఒక సాధారణ కురుమ కులానికి చెందిన కుటుంబంలో జన్మించిన కొమురయ్య ఒక మహోన్నత ఉద్యమానికి ఆద్యుడు అవడం తెలంగాణ ప్రజలకు గర్వకారణమని పేర్కొన్నారు. కురుమ, బిసి సంఘాల నాయకులు దొడ్డి కొమురయ్య చిత్రపతానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్వో పవన్ కుమార్, బిసిడివో అనిల్ ప్రకాష్, అసిస్టెంట్ బిసిడివో రాజమనోహర్ రావు, కురుమ, బిసి సంఘాల ప్రతినిధులు మీస బీరయ్య, కర్రె పావని, కడారి ఐలయ్య, జక్కని సంజయ్ కుమార్, గుంటి స్వరూప, విజయ్ కుమార్ తదితరులున్నారు.

# నేత కార్మికులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దు



### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** నేత కార్మికులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. తంగళ్లపల్లి మండలంలోని బద్దేనపల్లి టెక్స్టైల్ పార్కులో యజమానులతో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ టెక్స్టైల్ పార్కులో ప్రస్తుత పరిస్థితి ఏమిటి? ఎన్ని పరిశ్రమల్లో క్లాత్ ఉత్పత్తి అవుతుంది? ఎందరికి ఉపాధి కల్పిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అనంతరం టెక్స్టైల్ పార్కులోని ఒక పరిశ్రమలో క్లాత్ ఉత్పత్తి విధానాన్ని పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. సిరిసిల్ల లోని నేత కార్మికుల సమస్యలపై సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. కార్మికులకు ఉపాధి చేతి నిండా పని కల్పించడమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని వివరించారు. ఈ క్రమంలో టెక్స్టైల్ పార్కులోని యజమానులతో సమీక్ష సమావేశం నిర్వహించామని పేర్కొన్నారు. నేత కార్మికుల సమస్య పై సమగ్రంగా అధ్యయనం చేసిన తరువాతనే పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఆలోచన చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు యజమానులు మాట్లాడారు. తమకు విద్యుత్ బిల్లులో 50 శాతం సబ్సిడీ ఇవ్వాలని, పరిశ్రమల ఏర్పాటుకు ఎన్ఓసీ ఇప్పించాలని, కామన్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని తదితర అంశాలను విప్ దృష్టికి వారు తీసుకెళ్లారు. దీంతో విప్ స్పందిస్తూ ఈ విషయాలన్నీ సిఎం రేవంత్ రెడ్డి, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్ళి చర్చిస్తామని స్పష్టం చేశారు. నేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకం కాదని, యజమానులకు సైతం బకాయిలు విడతల వారీగా విడుదల చేయిస్తున్నామని తెలిపారు. నేత కార్మికుల సమస్యలు, భవిషత్ కార్యాచరణపై చరించేందుకు త్వరలో అన్ని సంఘాల నాయకులు, కార్మికులు, యజమానులు, ఆసాములతో సమావేశం ఏర్పాటు చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. సమావేశంలో చేనేత జౌళి శాఖ ఆర్ డీడీ వెంకట్రావు, ఏడీ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధికి కృషి

### కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** జిల్లాలో సంపూర్ణత అభియాన్ లక్ష్యాలను సమన్వయంతో పూర్తిస్థాయిలో సాధిద్దామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ లతో కలిసి జిల్లా అధికారులు, వైద్య సిబ్బంది, శిశు, సంక్షేమ శాఖ సిబ్బంది, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులతో నీతి అయోగ్ సంపూర్ణత అభియాన్ లక్ష్యాల సాధనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీతి అయోగ్‌లో భాగంగా వెనుకబడిన ప్రాంతాలలో ఆరోగ్యం, విద్య, వైద్యం, వ్యవసాయం, స్వయం సహాయక సంఘాల అభివృద్ధి, మహిళలు, శిశువుల సంక్షేమం సంబంధిత అంశాలపై సంపూర్ణత అభియాన్ ద్వారా ప్రత్యేక దృష్టి సాధించడం జరుగుతుందని, ఈ క్రమంలో కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాను సంపూర్ణత అభియాన్ ద్వారా ప్రథమ స్థానంలో ఉంచేందుకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పని చేస్తూ ఉద్యోగులు, అంగన్వాడి సిబ్బంది, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, పంచాయితీ కార్యదర్శులు, ఉపాధ్యాయులను సమన్వయం చేస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. సెప్టెంబర్ 30వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో సంపూర్ణత అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, నిర్దేశిత అంశాలపై అధికారులు సమిష్టిగా పనిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లాలని తెలిపారు. అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి, విద్య, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను పరిశీలించి వైద్య శిబిరంలో స్వయంగా బిపి పరీక్ష చేయించుకున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారం, జెడ్‌పిటిసిలు నాగేశ్వర్ రావు, శ్రీరామరావు, సంతోష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం, జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ ఎపిడి రామకృష్ణ, పాల్గొన్నారు.

# మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

### కలెక్టర్ అభిలాష అభినవ్



**ప్రజాపక్షం/ నిర్మల్ ప్రతినిధి :** వనమహోత్సవ కార్యక్రమానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వనమహోత్సవ కార్యక్రమ అమలు, శాఖల వారీగా లక్ష్యం తదితర అంశాల పై అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వనమహోత్సవ కార్యక్రమానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. జియో ట్యాగింగ్,నాటిన మొక్కల వివరాలను రోజువారీగా ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. మున్సిపాలిటీలు,గ్రామపంచాయితీ నర్సరీల్లో అందుబాటులో ఉన్న మొక్కల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా పూటు, పండ్లు, ఔషధ మొక్కలు అందుబాటులో ఉంచాలన్నారు. పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో అవసరమైన మొక్కలను పంపిణీకి సిద్ధంగా ఉంచాలన్నారు. శాఖల వారీగా గ్రామ,మండల, పట్టణ ప్రభుత్వ కార్యాలయాలలోని ఖాళీ ప్రదేశాల్లో విరివిరిగా మొక్కలు నాటాలని ఆదేశించారు. శాఖల వారీగా మొక్కల సంఖ్య,అందుబాటులో ఉన్న ఖాళీ ప్రదేశాల వివరాలను సమర్పించాలని సూచించారు.పంచాయతీ,గ్రామీణాభివృద్ధి,మున్సిపల్,అటవీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని వందశాతం పూర్తీ చేయాలనీ అన్నారు. గ్రామపంచాయితీ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, స్మశాన వాటికలు, పోలీస్ స్టేషన్లు, అటవీ శాఖ, ఇతర కార్యాలయాల్లో ఖాళీ ప్రదేశాలలో విరివిగా మొక్కలు నాటాలని ఆదేశించారు.వనమహోత్సవ కార్యక్రమ విజయవంతానికి ప్రజలు,విద్యార్థులు, యువతను భాగస్వామ్యం చేయాలనీ సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,డీఆర్డీఓ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రాజు,డీపీవో శ్రీనివాస్,జెడ్పీ సీఈవో గోవింద్,డీఈవో రవీందర్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య పోరాటాలతో సింగరేణిని కాపాడుకుందాం.. జెఎసి



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** సింగరేణిని ప్రైవేటుపరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా యూనియన్లకు అతీతంగా ఐక్య పోరాటాల ద్వారా సింగరేణిని ప్రైవేటుపరం కాకుండా కాపాడుకుందామని జెఎసి నాయకులు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం నస్పూర్ ప్రెస్ క్లబ్ లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బొగ్గు బ్లాకుల వేలంకు వ్యతిరేకంగా భవిష్యత్తులో చేసే పోరాటాల కార్యచరణకు అన్ని యూనియన్లతో కలిసి రౌండ్ టేండ్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎఐటియుసి, టిబిజికెఎస్, సిఐటియు యూనియన్ల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో సింగరేణి ప్రైవేటు పరం కానివ్వమని, అవసరమైతే పోరాటాల ద్వారా సింగరేణి కాపాడుకుంటామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో జెఎసి ఆధ్వర్యంలో జరిగిన నిర్ణయాల ప్రకారం 5వ తేదీన కలెక్టరేట్ కార్యాలయాల ముందు ధర్నా, 13వ తేదీన అన్ని జిఎం కార్యాలయాల ముందు ధర్నా, మెమొరాండాలను అందించడంతో పాటు 17వ తేదీన టెండర్లు ఓపెన్ చేసే ప్రాంతంలో ధర్నా చేసి, నిరసన కార్యక్రమాలు చేపట్టి, మెమొరాండాలు అందించడం మొదలగు కార్యక్రమాలను అన్ని జాతీయ సంఘాలుగా కలిసి చేస్తామని పేర్కొన్నారు. జెఎసి ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు అధిక సంఖ్యలో కార్మికులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శిలు వీరభద్రయ్య, సమ్మయ్య, ఏరియా బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, టిబిజికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, సిఐటియు బ్రాంచ్ అధ్యక్షులు బాలాజీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్, కోశాధికారి చంద్రశేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జడ్పిటిసి, ఎంపిటిసిలను సత్కరించిన పంచాయతీ అధికారులు



**ప్రజాపక్షం / బాన్సువాడ:** బాన్సువాడ మండలంలోని తాడ్కోల్ గ్రామంలో గురువారం జడ్పిటిసి పద్మ గోపాల్ రెడ్డి, ఎంపిటిసి ఇంద్ర రాజులను పంచాయతీ ప్రత్యేక అదికారి రాజశేఖర్, కార్యదర్శి ప్రశాంతి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భూషణ్ రెడ్డి, బుడ్మి సొసైటీ ఛైర్మన్ గంగుల గంగారాం, వైస్ ఛైర్మన్ మదుసూదన్ రెడ్డి, బుడ్డి కో ఆప్షన్ కమ్రు, వెంకట్ రాములు, నాయకులు పద్మాకర్ రావు దేశాయ్, మాజీ సర్పంచ్ కుమ్మరి రాజమణి రాజు, రాజిరెడ్డి, పెద్దాపురం విఠల్ రెడ్డి, పట్లోల్ల శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ లక్ష్మాగౌడ్, గంగారెడ్డి, పట్లోల్ల మోహన్ రెడ్డి, జనార్ధన్ గౌడ్, అల్లి జగన్, అందె రమేశ్, డైరెక్టర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వింజమూరుకు బస్సు సర్వీస్ ప్రారంభించిన డిపో మేనేజర్

**ప్రజాపక్షం/బాన్సువాడ:** బాన్సువాడ నుండి ఆంధ్రప్రదేశ్‌లోని వింజమూరు పామూరు సూపర్ లగ్జరీ బస్సు సర్వీసును గురువారం డిపో మేనేజర్ సరితాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూపర్ లగ్జరీ సర్వీస్ బాన్సువాడ నుండి ప్రారంభమై నిజామాబాద్, హైదరాబాద్, నాగార్జున్‌సాగర్, వినుకొండ, కనిగిరి మీదుగా వింజమూరు చేరుకుంటుందని ప్రయాణికులు బస్సు సర్వీసును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో సిబ్బంది, డ్రైవర్లు మల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం ముందు పురుగుల మందు డబ్బాలతో ఆందోళన

**ప్రజాపక్షం/నస్పూర్ :** నస్పూర్ మున్సిపల్ అధికారులు అకారణంగా ఇల్లు కూల్చారని బాధిత కుటుంబ సభ్యులు పురుగుల మందు డబ్బాలతో మున్సిపల్ కార్యాలయం ఎదుట గురువారం ఆందోళన చేపట్టారు. బాధితులు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం రేకుల షెడ్డు నిర్మించుకున్నామని, ఇంటి పన్ను, కరెంట్ బిల్లు కడుతున్నామని, అకారణంగా మా ఇల్లు కూల్చారని మాకు న్యాయం చేయాలని కోరారు. అక్రమంగా, అన్యాయంగా మున్సిపల్ కమిషనర్ లంచాలు తీసుకొని తమ ఇల్లును కూల్చి వేశారని బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన చేస్తున్న క్రమంలో పోలీసులు వారిని అడ్డుకొని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## హై కోర్టు ఆర్డర్ను దిక్కరిస్తున్న విద్యాధికార్లు

**ప్రజాపక్షం/పెద్దపల్లిప్రతినిధిః** ఖనిలోని కార్పొరేట్ రావుస్ విద్యాసంస్థలు సిబిఎస్ఈ అనుమతులు లేకున్న ఇష్టానుసారంగా యేదేచ్ఛగా కొనసాగిస్తున్న సందర్భంగా హై కోర్టు ఆశ్రయించడం జరిగిందని అక్షర గ్రూప్స్ ఛైర్మెన్ కోట కుమార్ పేర్కొన్నారు.అనంతరం మాట్లాడుతూ గోదావరిఖనిలోని సప్తగిరి కాలనీలోని రావుస్ విద్యాసంస్థ నా యొక్క సొంత బిల్డింగ్ లో రావుస్ పాఠశాల కొనసాగిందని దానికి ముందు శ్రీ అక్షర స్కూల్ నేను నా సొంతంగా నడిపించి తదనంతరం నా వ్యాపార రిత్యా నా స్కూలును నిర్వహణను నిలిపివేయడం జరిగిందన్నారు.తదనంతరం నా బిల్డింగ్ లోకి కిరాయికి రావుస్ విద్యాసంస్థ రావడం జరిగిందనీ, నేను గతంలో నడిపించిన శ్రీ అక్షర స్కూల్ కి సిబిఎస్ఈ అనుమతలోతో నిర్వహించడం జరిగిందని, అయితే రావుస్ విద్యాసంస్థలు మాత్రం వారికి ఎలాంటి సిబిఎస్ఈ అనుమతులు లేకున్నా రావుస్ విద్యాసంస్థలకు సీబీఎస్ఈ అనుమతులు ఉన్నాయని విద్యార్థులకు,తల్లిదండ్రులకు మోసపూరితమైనటువంటి కల్లబొల్లి మాటలతో, ప్రకటనలతో, హంగు ఆర్భాటాలతో విచ్చలవిడిగా అడ్మిషన్లు చేసుకొని వారిని మోసం చేయడం జరుగుతుందని, నాకు రావాల్సిన కిరాయి డబ్బులు కూడా ఇవ్వకుండా అవి అడిగితే రావుస్ యాజమాన్యంతో అప్పుడున్న ప్రభుత్వం, అప్పటి ఎమ్మెల్యే, అప్పటి పోలీస్ అధికార్ల అండదండలతో నాపై, నా కుటుంబ సభ్యులపై అనేక అక్రమ కేసులు కూడా పెట్టించడం జరిగిందన్నారు. కనీసం ఇప్పటికైనా రావుస్ విద్యా సంస్థను తక్షణమే నిర్వాహనను నిలిపివేయాలని పాలనధికారి నీ కోట కుమార్ కోరారు.

## విధ్యార్థి దశ నుంచే పర్యావరణ స్పృహ అలవర్చుకోవాలి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా విద్యాశాఖ, జిల్లా సైన్స్ ఆఫీస్ ఆద్వర్యంలో స్థానిక ఫిల్మ్ భవన్‌లో భూమి పునరుద్దరణ, ఎడారీకరణ నివారణ, కరువును తట్టుకునే శక్తి అనే అంశాలపై విధ్యార్థులకు పోస్టర్ తయారీ, కవిత్వ రచన పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిదిగా డీఈవో సిహెచ్ వి.ఎస్ జనార్ధన్‌రావు హాజరై మాట్లాడుతూ విధ్యార్థుల్లో చిన్నప్పటి నుంచే ప్రకృతి పట్ల ఆరాధన భావాన్ని పెంపొందించాలన్నారు. గ్రీన్‌హౌజ్ ఎఫెక్ట్, గ్లోబల్ వార్మింగ్‌లతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు సంభవిస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. సాధ్యమైనంతవరకు ప్లాస్టిక్‌ను నివారించాలన్నారు. పోటీలలో గెలుపొందిన విధ్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి చాడ జైపాల్ రెడ్డి, అకాడమిక్ మానిటరింగ్ అధికారి కర్ర అశోక్ రెడ్డి, మండల విద్యాధికారి మధుసూధనాచారి, డిసిఈబి మారం స్వదేశీ కుమార్, గాజుల రవీందర్, మిల్కూరి శ్రీనిఆస్, ఆంజనేయులు, ఉజ్వల, సుధాకర్, మంజూరలి, ఓదెలు, కుమార్ తదితరులున్నారు.

## సార్... మా పాఠశాలలోనే ఉండాలి



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** సార్ మీరు మా పాఠశాలలోనే ఉండాలని విద్యార్థులు ఓ ప్రధానోపాధ్యాయుని వేడుకున్న కాలూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పరిస్థితి నెలకొంది. సుధాకర్‌రెడ్డి గత 13 ఏళ్లుగా ఒకే పాఠశాలలో విద్యను బోధిస్తూ 18 మంది విద్యార్థులున్న కాలూర్ పాఠశాలను 180 మంది విద్యార్థులయ్యేలా కృషి చేయటం కాకుండా పాఠశాల అభివృద్ధి కోసం స్వంత డబ్బులను ఖర్చు చేస్తూ విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడ్డారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టడంతో భీమ్‌గల్ మండలంలోని పల్లికొండకు ప్రమోషన్‌పై వెళ్లారు. కాగా గురువారం కాలూర్ పాఠశాలలో గ్రామాభివృద్ధి కమిటీ పాఠశాల ఆధ్వర్యంలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సార్ మీరు మా స్కూల్‌లోనే ఉండాలి, మాతోనే ఉండాలంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఎంత చెప్పినప్పటికీ వినకుండా సార్ చేయి పట్టుకున్నారు. అక్కడ ఉపాధ్యాయులు విద్యార్థులకు నచ్చజెప్పారు. మీకు ఎలాంటి సహాయ సహకారాలు కావలన్న నేను అందుబాటులో ఉంటానని ఆ ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు ధైర్యం చెప్పాడు. అనంతరం పూర్వ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయుడికి సన్మానం చేసి మాట్లాడారు. ఈ సారి వల్లనే మా పిల్లలు బాగా చదివారని, లేకపోతే మా పిల్లల భవిష్యత్తు ఏమై ఉంటుందోనని ఇలాంటి ఉపాధ్యాయులు దొరకడం మా అదృష్టమని కొనియాడారు.

## బొంతల ముచ్చట్లు పుస్తక ఆవిష్కరణ

**ప్రజాపక్షం/బోథ్ :** సాగునీటి పారుదల శాఖ విశ్రాంత ఇంజనీర్,మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కార్యాలయంలో ఓఎస్‌డి గా పని చేసిన శ్రీధర్ రావు దేశ్‌పాండే రాసిన బొంతల ముచ్చట్లు అనే పుస్తకాన్ని గురువారం బోథ్ పట్టణంలో ఆవిష్కరించారు. బోథ్ ప్రాంత భౌగోళిక, సామాజిక,సాంస్కృతిక, రాజకీయ, ఆర్థిక అంశాలు ఇక్కడి ప్రజల ఆచార వ్యవహారాలతో పాటు బాల్య జీవిత విశేషాలతో బొంతల ముచ్చట్లు అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆయన మిత్రులు, గురువులు అంబాదాస్, నందయ్య,దేవన్న,మిత్రులు రమేష్ బాబు, నర్సయ్య,సదానందం, అరవింద్, రావుల శంకర్, మురళీ, ముస్తాఫా,సురేష్ వైద్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యానికి పెద్దపీట



**ప్రజాపక్షం/నిజామాబాద్ః** ప్రజాఆరోగ్యానికి ప్రాముఖ్యతను ఇస్తామని జిల్లా మున్సిపల్ పరిధిలో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని మున్సిపల్ జనరల్ ఫండ్ నుండి 5.5 లక్షలను 26,46, 48 డివిజన్ల కనెక్షన్ కాలువ నిర్మాణ పనికి శంకుస్థాపన గావిస్తున్నామని నగర మేయర్ దండు నీతూకిరన్ అన్నారు. గురువారం ఆయా డివిజన్ల కార్పోరేటర్లతో కలిసి డివిజన్ల అనుసంధానపు కాలువ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రజారోగ్యానికి అత్యంత ప్రాముఖ్యతనిస్తూ జిల్లా కార్పోరేటర్లు, అధికారులు పని చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో స్థానిక డివిజనల్ కార్పోరేటర్లు వనిత, అక్బర్ హుస్సేన్, నాయకులు అరుణ్, రాము, ఇంజనీర్ సల్మాన్ పాల్గొన్నారు.

## ఎస్‌సి, ఎస్‌టి కార్మికుల సమస్యలను పర్యవేక్షించాలి



**ప్రజాపక్షం / నస్పూర్ :** సింగరేణి సంస్థలో పనిచేస్తున్న వెనుకబడిన తరగతులు ఎస్‌సి, ఎస్‌టి కార్మికులు సంస్థాగతంగా ఎదుర్కొంటున్న సమస్యలు, రూల్ ఆఫ్ రిజర్వేషన్ లను పర్యవేక్షించాలని సింగరేణి కాలరీస్ షెడ్యూల్డ్ క్యాస్ట్ అండ్ షెడ్యూల్ ట్రైబ్ అసోసియేషన్ (1630/1982) అధ్యక్షులు యాట ఓదెలు, వర్కింగ్ ప్రెసిడెంట్ గంగారపు లింగమూర్తి అన్నారు. ఈ మేరకు గురువారం జాతీయ ఎస్‌సి కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామచందర్ ను కలిసి వెనుకబడిన తరగతులకు చెందిన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించి, పరిష్కారం కొరకు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రధాన కార్యదర్శి రామచందర్ లు ఉన్నారు.

## మంచినీటి పంపును సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** గ్రామంలో ఏర్పాటు చేసిన మంచినీటి పంపును సద్వినియోగం చేసుకోవాలని జడ్‌పిటిసి ఫోరం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం ఆసిఫాబాద్ మండలంలోని ఇపల్ నవేగం గ్రామంలోని పోచమ్మ ఆలయం వద్ద నిర్మించిన మంచి నీటి పంపును మాజీ ఎంపిపి అరిగేల మల్లికార్జున్ తో కలిసి కొబ్బరి కాయ కొట్టి మంచినీటి పంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోచమ్మ ఆలయం కి వచ్చే భక్తులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, వర్షాలు సకాలంలో కురవాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. అనంతరం చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో యూత్ లీడర్ సతీష్, నరేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బస్ షెల్టర్ నిర్మించాలి




**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** జిల్లాలోని దహెగాం మండల కేంద్రంలో ప్రయాణీకుల సౌకర్యార్థం బస్ షెల్టర్ నిర్మించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గందె వెంకటేష్ కోరారు. బస్ షెల్టర్ నిర్మించాలని గురువారం జిల్లా కేంద్రంలో ఆర్‌టిసి డిపో మేనేజర్ విశ్వనాథ్‌కు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో బస్ షెల్టర్ లేకపోవడంతో ప్రయాణీకులు వర్షానికి తడుస్తూ, ఎండకు ఎండుతూ, చలిలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బస్సుల కోసం వేచి చూసే సమయంలో రోడ్లపై ఉండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ముఖ్యంగా మహిళలు, వృద్దులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పెంచికల్ పేట్ నుండి దహెగాంకు బస్సు సౌకర్యాన్ని కల్పించాలని డిఎంను కోరారు. వినతిపత్రాన్ని అందజేసిన వారిలో నాయకులు జంపాల శ్రీనివాస్, ముడిమడుగుల తిరుపతి, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# అరుదైన శస్త్రచికిత్సతో ప్రాణం పోసిన యశోద ఆసుపత్రి

**ప్రజాపక్షం/మంచిర్యాల:** మంచిర్యాల జిల్లాకు చెందిన రవికుమార్ అనే యువకునికి అరుదైన స్టిమ్ సెల్ మార్పిడిని విజయవంతంగా ఆపరేషన్ నిర్వ హించి సికింద్రాబాద్ యశోదా ఆసుపత్రి వైద్య చరిత్రలో అరుదైన రికార్డును సాధించింది. ఈ శస్త్ర చికిత్స విషయమై గురువారం మంచిర్యాలలో యశోద ఆసుపత్రి కన్సల్టెంట్ హెమటాలజిస్ట్, హెమటో అంకాలజిస్ట్, బోన్ మ్యారో ట్రాన్స్‌ఫ్లాంట్ ఫిజిషియన్ డాక్టర్ కరుణ కుమార్ పాత్రికేయులతో బాధిత కుటుంబంతో కలిసి మాట్లాడారు. మంచిర్యాలకు చెందిన సుధీర్ అనే



వ్యక్తి ఏప్రిల్ మొదటి వారంలో తీవ్రమైన అప్లాస్టిక్ అనీమియా అనే తీవ్రమైన వ్యాధితో బాధపడుతున్నారని ఆయన సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి సంప్రదించినట్లు తెలిపారు. ఫిబ్రవరి నుండి కామెర్లు కలిగి ఉన్నాడని, దానికోసం ఆయుర్వేద మందు తీసుకున్నాడని కామెర్లు వ్యాధితో పాటు దీర్ఘకాలంగా జ్వరం రావడంతో ఆసుపత్రిలో చేరగా కొన్ని పరీక్షల తర్వాత అతను లివర్ ఫంక్షన్ టెస్టు, ప్రోగ్రెసివ్ సైటోపెనియా తక్కువ స్థాయి ఎర్ర రక్త కనాల, తెల్ల రక్త కణాలు తగ్గి తీవ్రమైన రక్తహీనతతో బాధపడుతున్నాడని తెలిపారు. రక్తహీనతకు చికిత్స చేయకపోవడంతో అనేక మంది మరణాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో యశోద ఆసుపత్రి సిబ్బంది శ్రీనివాస్, అనీల్, రాజేంద్రప్రసాద్‌తో పాటు రోగి రవికుమార్ బంధువులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి



**ప్రజాపక్షం/రామగిరి:** భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి అన్నారు. రామగిరి మండల కేంద్రంలో బుధవారం ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వ కార్మిక శాఖ మంత్రి మరియు ఆర్థిక శాఖ మంత్రి అసెంబ్లీ సమావేశాలలో భవన నిర్మాణ కార్మికులకు బైకులు పంపిణీ చేస్తామని అలాగే హెల్త్ కార్డులు జారీ చేస్తామని జిల్లాకు ఒక కార్మిక సంక్షేమ భవనం కటిస్తామని హామీ ఇచ్చి విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే 50 సంవత్సరాలు నిండిన కార్మికులకు 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని పనిముట్లు కొనుక్కునేందుకు బ్యాంకు ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## పాత్రికేయుని కుటుంబాని శ్రారాం శ్యామ్ పరామర్శ



**ప్రజాపక్షం/జమ్మికుంట:** హుజురాబాద్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు పత్తి విష్ణువర్ధన్ రెడ్డి గుండెపోటుతో ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలిసిందే. గురువారం జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ వారి నివాసానికి వెళ్లి విష్ణువర్ధన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్, చేల్పూర్ మాజీ సర్పంచ్ మహేందర్, రైతు సమన్వయ సమితి జిల్లా మెంబర్ లింగారావు, ఫిషరీస్ కో ఆపరేటివ్ మెంబర్ నారాయణ తదితరులున్నారు.

## ట్రిపుల్ ఐటికి ఆరుగురు విద్యార్థుల ఎంపిక

**ప్రజాపక్షం/శంకరపట్నం:** బాసర ట్రిబుల్ ఐటికి శంకరపట్నం మండలం మోడల్ స్కూల్ నుంచి ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. బాసర ట్రిబుల్ ఐటిలో తాళ్ల నిఖిల, ముష్కె కావ్య, సుంకె సంజన, గట్టు స్పందన, రెడ్డి శ్రీనిధి, కల్లెపల్లి సంతోష్ కుమార్‌లు సీటు సాధించారు. సీటు పొందిన విద్యార్థులను ప్రిన్సిపాల్ జ్యోతి అభినందించారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజీలో తరగతుల బహిష్కరణ,,,

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** నీట్ పరీక్షలో నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని,గురువారం రోజున దేశవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ కార్యక్రమంలో భాగంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తరగతులను బహిష్కరించి కళాశాల బయట నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వామపక్ష ఎస్.ఎస్ కన్వీనర్ కైలాస్ మాట్లాడూతా నీట్ పరీక్షల్లో అక్రమాలు జరిగి నేల రోజులు గడిచినా కూడా ప్రధానమంత్రి,కేంద్ర విద్యాశాఖ మంత్రులు కనీసం స్పందించకపోవడం విద్యార్థుల పట్ల ఈ బీజేపీ ప్రభుత్వానికి ఎంత నిర్లక్ష్యం ఉందో అర్థమవుతుందని అన్నారు.24 లక్షల విద్యార్థుల భవిష్యత్తును కేంద్ర ప్రభుత్వం అంధకారం చేసిందని అన్నారు.వెంటనే ఎన్.టి.ఏ సంస్థను రద్దు చేసి,మళ్లీ నీట్




పరీక్షలను నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.ఈ సమస్య పరిష్కారం అయ్యేంత వరకు పోరాడతామని తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షుడు ఎంబడి.రాకేష్,పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్షడు సింగారీ వెంకటేష్,మహేందర్,ఎస్.ఎఫ్.ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సీ.హెచ్.దిగంబర్,నాయకులు కిరణ్,శ్రావణ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల కోసం ప్రజల పక్షాన పోరాటం

**ప్రజా పక్షం/పెద్దపల్లి టౌన్ :** రాష్ట్రంలో 35 లక్షల పేద ప్రజలకు ఇప్పటికీ రేషన్ కార్డులు లేకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్నో పథకాలకు నోచుకోకుండా పోతున్నారని న్యూ ఇండియా పార్టీ నాయకులు డాక్టర్ జేవి రాజు, వేముల అశోక్ అన్నారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేషన్ కార్డులు లేని వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని, రాబోవు అసెంబ్లీ సమావేశాల్లో రేషన్ కార్డుల గురించి చర్చ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మీద ఎమ్మెల్యేలు ఒత్తిడి తెచ్చి అర్హులకి రేషన్ కార్డులు అందజేయాలని కోరారు. రాష్ట్రంలో గత 10 సంవత్సరాలుగా గత ప్రభుత్వ పాలనలో రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. నాటి బీఆర్ఎస్



ప్రభుత్వ విధానాలను తూర్పార పట్టిన కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కొంత సమయం కావాలని అడగడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రేషన్ కార్డులు జారీ చేయాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా న్యూ ఇండియా పార్టీ ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎండి ఫిరోజ్, మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పదవి ఉన్నా.. లేకున్నా నిత్యం ప్రజలతోనే

**ప్రజాపక్షం/పెంచికల్‌పేట్ :** పదవులు ఉన్నా.. లేకున్నా నిత్యం ప్రజలతో ఉండి సేవ చేయడమే తమ లక్ష్యం అని జడ్‌పిటిసి సముద్రాల సరిత అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎలకపల్లి రైతు వేదికలో మండల పరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలో జెడ్‌పిటిసి, ఎంపిపి, ఎంపిటిసిల ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జడ్‌పిటిసి సముద్రాల సరిత మాట్లాడుతూ పదవి లేదని ఊరుకోకూడదని, నిత్యం ప్రజలతోనే ప్రజా సమస్యలను నిరంతరం తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించేందుకు ముందు ఉండాలన్నారు. ఎంపిపి, ఎంపిటిసిల, ప్రజల, అధికారుల సహకారంతో ఐదు సంవత్సరాల కాలం పూర్తి చేశామని, ఐదు సంవత్సరాల కాలంలో వచ్చిన నిధుల్లో 12



గ్రామ పంచాయతీలకు ఖర్చు చేయడం జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో ఉన్నతమైన పదవుల్లో కొనసాగుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వరరావు, జాజిమొగ్గ సుజాత ,చౌదరి కమల, సయ్యద్ సాజిద్, సంజీవ్, చంద్రమౌళి శ్రీనివాస్ మధునయ్య సుధాకర్ రాజన్న నాయకులు ప్రజా ప్రతినిధులు మండల, పంచాయతీ, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శం

**ప్రజాపక్షం/పెద్దపల్లిరూరల్:** దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శమని అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జి.వి శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. గురువారం అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. మహనీయులను ఒక



కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, జెడ్పిటిసి రాములు, సంఘ అధ్యక్షులు మల్లేశం, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య టెస్టుల పేరుతో ఆందోళనకు గురి చేస్తున్న సింగరేణి యాజమాన్యం



**ప్రజాపక్షం/రామగిరి :** సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఉచిత వైద్యం కల్పించని యాజమాన్యం ఆరోగ్య టెస్టుల పేరుతో కార్మికులనుసింగరేణి అధికారులు ఆందోళనకు గురి చేస్తున్నారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న అన్నారు. గురువారం రామగిరి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో విభాగంలో పనులు చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ప్రధానంగా డస్ట్ వల్ల వచ్చే జబ్బులకు ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయ్ కానీ మైనింగ్ ఏరియాలో అదేవిధంగా అధికారుల, పర్మినెంట్ కార్మికుల నివాస ప్రాంతలలో, ఆఫీస్, ఏరియాలో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్టు కార్మికులకు ప్రధానంగా దుమ్ము, దూళి వల్ల ఆరోగ్యపరమైన సమస్యలు వస్తుంటాయని కానీ ఈ కార్మికులకు సింగరేణిలో ఎక్కడ కూడా ఉచిత వైద్యం ఇన్ పేషెంట్ గా కల్పించడం లేదని అలాంటి పరిస్థితుల్లో నేడు సింగరేణి యాజమాన్యం ఆరోగ్యవంతమైన కార్మికులు కావాలని ఉద్దేశంతో డిస్పెన్సరీ మరియు మైనింగ్ ఏరియాలో ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ న్నారని దీనివల్ల కార్మికులు ఆందోళన గురి అవుతున్నారు.

## మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా జగన్మోహన్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



**ప్రజా పక్షం /సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా సి జగన్మోహన్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు.జిల్లా ఉద్యానవన శాఖ అధికారి విధులు నిర్వహిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా అదనపు బాధ్యతలను స్వీకరించారు.అధికారి జగన్మోహన్ రెడ్డికి సుల్తానాబాద్ ఎంపీడీవో దివ్య దర్శన్ రావుస్వాగతం పలికారు.

## రెండవ విడత ఐటిఐ ప్రవేశాల దరఖాస్తుకు జూలై 15 వరకు గడువు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐలలో మిగిలి ఉన్న సీట్ల కోసం రెండవ విడత ప్రవేశాలకు జూలై 15 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఐటిఐ ప్రిన్సిపాల్ ఏ. నరసింహాచారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లిజిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పారిశ్రామికశిక్షణా సంస్థలలో 202425వ విద్యా సంవత్సరం ప్రవేశాలకుమిగిలి వున్న సీట్ల కోసం రెండవ విడత 10వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు తమ ఒరిజినల్ పదవ తరగతి మెమో, బోనఫైడ్, క్యాస్ట్, ఆధార్, టిసి, ఇతర ధ్రువపత్రాలను స్కాన్ చేసి iti.telangana.gov.in వెబ్ సైట్ నందు 100 రూపాయల వెరిఫికేషన్ ఫీజు చెల్లించి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమ సొంత సెల్ ఫోన్ నెంబర్ ఈమెయిల్ ఐడి ఉపయోగించాలని , దరఖాస్తు చేసినపుడు ఉపయోగించి నటువంటి ఫోన్ నెంబర్, ఈమెయిల్ ఐడిలను ఐ.టి.ఐ పూర్తయ్యే వరకు మార్చకూడదని, మార్చినచో అడ్మిషన్ క్యాన్సిల్ అయ్యే అవకాశంఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్ చేసిన ప్రతి అభ్యర్థి తమకు నచ్చిన ట్రేడ్లలో ఎక్కువ ఐ.టి.ఐ లలో ఆప్షన్లను ఎంచుకోవాలని , ఇట్టి అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని నరసింహాచారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మంత్రి పదవికి కోసం ఎమ్మెల్యే అనుచరుల పూజలు

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ విస్తరణ త్వరలో చేయనున్నట్లు ప్రభుత్వ వర్గాల నుండి ప్రకటన రావడంతో మంచిర్యాల శాసనసభ్యుడు కొక్కిరాల ప్రేంసాగర్‌రావుకు మంత్రి పదవి వరించాలని కొరుతూ గురువారం ఆయన అనుచరులు, కాంగ్రెస్ నాయకులు సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్రేంసాగర్‌రావు ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్నారని పార్టీ కోసం పని చేస్తున్న ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వాలని అధిష్టానంను కోరారు. ఈ సదర్భంగా 1116 కొబ్బరి కాయలు కొట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం



**ప్రజాపక్షం/శంకరపట్నం:** నీట్, నెట్ పరీక్షల ప్రశ్నపేపర్ల లీకేజీలను నిరసిస్తూ వామపక్ష విధ్యార్థి యువజన సంఘాల ఆద్వర్యంలో దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్‌లో భాగంగా శంకరపట్నం మండల వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ నిర్వహించినట్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కనకం సాగర్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు ఐయన్‌లు తెలిపారు. నీట్, నెట్ పరీక్ష పేపర్ల లీకేజీతో నష్టపోయి ఆందోళన చెందుతున్న విధ్యార్థులు, వారి తల్లిదండ్రులకు భరోసా కల్పించడంలో కేంద్రంలో మోడీ ప్రభుత్వం విఫలమయ్యిందన్నారు. దేశవ్యాప్తంగా 24 లక్షల మంది రాసిన నీట్ పేపర్ లీకేజీ ఘటనకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. లీకేజీ ఘటనపై దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి దేవేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, పేపర్ లీకేజీ ఘటనపై ప్రధాని మోడీ దేశ ప్రజలకు, విధ్యార్థులకు క్షమాపణలు చెప్పాలన్నారు. నీట్ పరీక్ష నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి యుజన సంఘాల నాయకులు ఆది అరవింద్, సన్నీ, నాని, అజిత్ తదితరులున్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సుగుణక్క

**ప్రజాపక్షం/దస్తురాబాద్:** మండలంలోని దేవుని గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గుజ్జుల బుచ్చన్న బుధవారం ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో మృతి చెందాడు..ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణక్క దేవుని గూడెం లోని వారి స్వగృహానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని గురువారం పరామర్శించారు.మృతికి గల కారణాలను తెలుసుకుని సానుభూతి ప్రకటించారు.బుచ్చన్న ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.సుగుణక్కతో వారి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.వారిని సుగుణక్క ఓదార్చారు.ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల సుగుణ,రజవ్వ,వేంకటేశ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు నీటి కష్టాలు



**ప్రజాపక్షం/ముత్తారం:** ముత్తారం మండలం లక్కారం గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు కొన్ని రోజులుగా నీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు నీటి సౌకర్యం కోసం కొన్ని సంవత్సరాల క్రితం బోరును ఏర్పాటు చేశారు. అయితే బోరులో నీరు అడుగటంతో గత కొన్ని రోజులుగా విద్యుత్ నీటి కష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ క్రమంలో గురువారం విద్యార్థులు తాము మధ్యాహ్న భోజనం చేసిన తరువాత చేతులు, తిన్న ప్లేట్లు కడిగేందుకు నీరు లేని దుస్థితి ఏర్పడింది. దీన్ని గమనించిన స్థానికుడు ఓ బకెట్ లో బిందె ద్వారా నీటిని పోస్తూ విద్యార్థుల నీటి ఇబ్బంది నుంచి తాత్కలిక ఉపశమనం కలిగించాడు. విద్యార్థులు నీటి కష్టాలు ఎదుర్కోవడంపై ప్రజలు ముక్కునవేలేసుకుంటున్నారు. ఈ విషయంపై అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. విద్యార్థినీ, విద్యార్థులు బాత్ రూం వెళ్లే సమయంలో కూడా నీళ్లు లేని దుస్థితి దాపురించిందని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లక్కారం జడ్పిహెచ్ఎ స్ పాఠశాలలో నీటి సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు: జెడ్పిటిసి

**ప్రజాపక్షం/లక్ష్మణచందా:** జడ్పిటిసిగా పదవీకాలంలో సహకరించిన ప్రతి ఒక్కరికి జడ్పిటిసి ఓస రాజేశ్వర్ ధన్యవాదాలు తెలిపారు.జడ్పి పదవీ కాలం పూర్తవడంతో గురువారం నిర్మల్ జడ్సి పదవీకాలం పూర్తవడంతో గురువారం నిర్మల్ జడ్పీ కార్యాలయంలో వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మండల అభివృద్ధికి కృషి చేసిన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి,డిసిసి అధ్యక్షుడు శ్రీహరి రావు,ఉమ్మడి ఆదిలాబాద్ డిసిసిబి వైస్ చైర్మన్ రఘునందన్ రెడ్డిలకు రుణపడి ఉంటామని అన్నారు.జెడ్పిటిసి సభ్యులను జెడ్పి సీఈఓ,అధికారులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ జెడ్పిసిఈఓ లు పాల్గొన్నారు.

## ఇంటింటికి మొక్కల పంపిణీ



**ప్రజాపక్షం/ముత్తారం:** ముత్తారం మండలంలోని ఒడేడు గ్రామంలో ప్రతి ఇంటింటికీ అధికారుల ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ కార్యదర్శి స్వప్న, సిబ్బందితో కలిసి ఇంటింటికి నాలుగు మొక్కలను పంపిణీ చేశారు. సందర్భంగా కార్యదర్శి స్వప్న మాట్లాడుతూ ఒడేడు గ్రామంలోని ప్రతి ఇంటింటికి నాలుగు మొక్కల చొప్పున పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మొక్కలను నాటాక పర్యవేక్షణ బాధ్యతను తీసుకోవాలని ప్రజలకు సూచించారు. అలాగే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తమ ఇండ్ల ముందు చెత్తాచెదారం పడవేయకుండా గ్రామపంచాయతీ నుండి వచ్చే ట్రాక్టర్ లో చెత్తను వేయాలని కార్యదర్శి ప్రజలకు తెలిపారు. అలాగే గ్రామంలోని ప్రతి ఇంటికి జామ, నేరేడు, సీతాఫలం, పున్నంగి వంటి రకాల మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్ ,గ్రామపంచాయతీ సిబ్బంది ప్రభాకర్, రాజ్ కుమార్, బండారి చిన్నయ్య, సారయ్య, పద్మ, దాసరి రవీందర్ గౌడ్, తోపాటు తదితరులు ఉన్నారు.

## మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాపక్షం/నేరడిగొండ:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలలుగన్న మహిళా సమైక్య సంఘాలను కోటీశ్వరులుగా మార్చడమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తున్న మహిళ సంఘాలను బలోపేతం చేస్తూ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే ఉద్దేశంలో మండలంలోని కుమారి గ్రామ సరస్వతి గ్రామైక్య సంఘం ఎంపికైనందున ఆదిలక్ష్మి సంఘం 2002 నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు 12 లక్షల 50 వేల రుణాన్ని తీసుకోగా భారీ సరస్వతి అను సభ్యురాలు 2002 నుండి ఇప్పటివరకు 65 సంవత్సరాలు సంఘం కోసం పని చేస్తూ గురువారం రిటైర్మెంట్ తీసుకొని డబ్బులను 22 వేలను సంఘ సభ్యులు శాలువా సన్మానంతో సత్కరించి తన విశ్రాంత జీవితాన్ని గడపడానికి తమ సేవలను ఉపయోగించుకున్నందుకు ధన్యవాదాలు తెలుపుతూ వీడుకోలు పలికారు.ఈ కార్యక్రమంలో సీసీలు లింగారాజ్,వివో ఏ.లక్ష్మన్న,గ్రామైక్య మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ''మహిళల భద్రతే షీ టీమ్స్ లక్ష్యం''




**ప్రజాపక్షం/నిర్మల్‌రూరల్:** నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆదేశానూసరం ద్యంగాపూర్ లోని,మహిళ ప్రాంగణంలో షీ టీం అవగాహన కార్యక్రమం నిర్వహించటం జరిగిందని ఎస్.ఐ. జ్యోతిర్మయి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె షీటీం గురించి వివరిస్తూ మహిళలందరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్ గాని వాట్సాప్ కాల్ గాని మాట్లాడవద్దని అపరిచిత వ్యక్తులు కానీ అపరిచిత గ్రూపుల నుండి వచ్చినటువంటి అన్ నోన్ లింకులను ప్రెస్ చేయవద్దని వివరిస్తూ ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని,దీనిలో భాగంగా మహిళలు ఆపద సమయంలో డయల్ 100,షీ టీమ్ నెంబరుకు సంప్రదించాలని,ఆడవాళ్ళు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా సమస్య వచ్చినపుడు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టినటువంటి.టి.సేఫ్ యాప్(ట్రావెల్ సేఫ్) ను ప్రతి ఒక్క మహిళ ఉపయోగించుకోవాలని,ఏదైనా సమస్య వచ్చినప్పుడు మౌనంగా భరించకుండా ముందుకు వచ్చి షీ టీమ్ ని సంప్రదించి,వారి సమస్యలను పరిష్కరించుకోవాలని,ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని అవసరమైన ఆత్మ రక్షణ విద్యలను నేర్చుకోవాలని అని సోషల్ మీడియా ను వాడుతున్న వారు వాటి పరిధి ని తెలుసు కోవాలని అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదని,ఒక వేళ సోషల్ మీడియా లో హరాస్మెంట్,సైబర్ క్రైమ్ కు గురి అయితే తక్షణమే షీ టీమ్ కానీ,పోలీసులకు కానీ సంప్రదించాలని తెలియపర్చనైనది.ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని తమ వ్యక్తిగత విషయాలను వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో గాని,ఇతరులకు గాని షేర్ చేయొద్దని,అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది,కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని,ఒక వేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువు పోతుందని భయపడకుండా షీ టీమ్ ని సంప్రతించాలని..షీ టీం కి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయని,బాధితురాలు షీ టీమ్ ఆఫీస్ కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని కావున ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని,షీ టీమ్ వాట్స్ అప్ నంబర్ 8712659550 కి తెలియచేసిన చోతగిన చర్య తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా కానిస్టేబుల్స్ రమాదేవి,రాధిక,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి సబ్ స్టేషన్ పరిధిలోగల 11కేవీ ఖమ్మం పల్లి లీడర్ లోని విద్యుత్ వినియోగదారులకు విద్యుత్తు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్కో ఏఈ హనుమాన్ నాయక్ తెలిపారు. 11 కెవి విద్యుత్తు లైన్ కింద ఉన్న చెట్ల కొమ్మలు తొలగించే క్రమంలో విద్యుత్తు అంతరాయం కలుగుతుందని వారు తెలిపారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

## ముత్తారం విద్యార్థినికి ఐఐటిలో 410వ ర్యాంక్



**ప్రజాపక్షం/ముత్తారం:** ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన కాసు సుకన్య ఐఐటిలో అత్యంత ప్రతిభ కనబరిచింది. ఇటీవలే విడుదలైన ఐఐటి ఫలితాల్లో లక్కారం గ్రామానికి చెందిన కాసు సుకన్య 410వ ర్యాంక్ సాధించింది. గతంలో ఎస్ఎస్సి ఫలితాల్లో 9.8జిపిఎ సాధించి, ఐఐటిలో 410 ర్యాంక్ సాధించడం పట్ల కాసు సుకన్యను, ఆమె తల్లిదండ్రులు కాసు కొమలత రాజశేఖర్ ను గ్రామస్తులు అభినందించారు.

## పదవీ కాలం ముగిసిన ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/కాసిపేట:** ఐదు సంవత్సరాల పదవి కాలం పూర్తి చేసుకున్న జడ్పిటిసి, ఎంపిపి లతో పాటు ఎంపిటిసి లకు ఆత్మీయ సమ్మేళనం లో భాగంగా బుధవారం కాసిపేట ఎంపిడిఓ సమావేశం మందిరంలో అధికారులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించి మేమోంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఐదేళ్ల సేవలో సహకరించిన ఎంపిటిసి లకు, అధికారులకు ఎంపిపి రోడ్డ లక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపిటిసిలు మాట్లాడుతూ పదవి ఉన్నా లేకున్నా మండల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. జడ్పిటిసి పల్లె చంద్రయ్య మాట్లాడుతూ ఐదేళ్ల పదవీకాలంలో మాజీ ఎంఎల్ఏ దుర్గం చిన్నయ్య సహకారంతో మండలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసుకోవడం జరిగిందని, ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ అటు అభివృద్ధిలో ఇటు ప్రజాసేవలో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రొడ్డ లక్ష్మి , వైస్ ఎంపిపి పుస్కూరి విక్రం రావు, జడ్పిటిసి పల్లె చంద్రయ్య, సింగిల్ విండో చైర్మన్ నీలా రాంచందర్, ఎంపిడిఓ సత్యనారాయణ సింగ్, ఎంపిఓ నాగరాజు, కో ఆప్షన్ మెంబర్ సిరాజ్ ఖాన్, ఇజిఎస్ ఎపిఓ నవీన్ కుమార్, ఐకెపి ఎపిఎం వెంకటేష్, ఎంపిటిసిలు, మండల పరిషత్ అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## మండలంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం




**ప్రజాపక్షం/కెరిమేరి :** దేశ వ్యాప్త విద్యా సంస్థల బంద్‌లో భాగంగా గురువారం ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించి బంద్ విజయవంతమైందని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సతీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు సంపూర్ణంగా బంద్ పాటించాయని, బంద్‌కు సహకరించిన విద్యా సంస్థల యాజమాన్యానికి, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ కౌన్సిలింగ్‌ని వెంటనే ఆపివేయాలని, విద్యారంగ పరిరక్షణకై తీసుకున్న కార్యాచరణలో ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు భాగస్వాములు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు రాజేందర్, శేఖర్ పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య ఆశయాల సాధన దిశగా పాటుపడదాం



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య ఆశయాల సాధన దిశగా అందరం కలిసి పాటుపడదామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్ తో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ తొలి సాయుధ పోరాట యోధుడిగా దొడ్డి కొమురయ్య వీరోచిత పోరాటం చేశారని, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, వెట్టిచాకిరికి గురవుతున్న పేద, బడుగు, బలహీన వర్గాల విముక్తి కొరకు పోరాడారని అన్నారు. మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, వారి ఆశయాల సాధనకు అందరం కలిసి సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి, జిల్లా అధికారులు, ఆసిఫాబాద్ జడ్పిటిసి అరిగెల నాగేశ్వరరావు, యాదవ సంఘం నాయకులు మల్లికార్జున్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తిర్యాని పోలీస్ స్టేషన్ సందర్శించిన ఎస్పి




**ప్రజాపక్షం/తిర్యాని:** తిర్యాని పోలీస్ స్టేషన్ ను కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి డివి. శ్రీనివాస రావు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో పలు రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగుసూచనలు చేశారు. అలాగే నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని సందర్శించారు. అనంతరం ఆయన పోలీస్ సిబ్బందితో మాట్లాడారు. ఫిర్యాదుదారులతో, బాధితులతో స్నేహపూర్వకంగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి సదయ్య, రెబ్బన సిఐ చిట్టి బాబు, తిర్యాని ఎస్ఐ చుంచు రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు

**ప్రజాపక్షం/లోకేశ్వరం:** నిరుద్యోగ యువతీ యువకులు 18 నుండి 25 సంవత్సరాల యువతి,యువకులు శిక్షణ పొంది ఉద్యోగం సంపాదించుకోనే అవకాశం అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు తెలియజేశారు.స్వామి రామానంద తీర్థ ట్రస్ట్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిరుద్యోగులు ఉచిత హాస్టల్,భోజన వసతి కలదు అని శిక్షణ పూర్తి చేసుకున్న వారికి వివిధ రంగాల్లో ఉద్యోగం కల్పించబడును ఎలాంటటి ఫీఉ లేకుండా యువకులు సద్వినియోగం చేసుకోవాలని స్వామి రామానంద ట్రస్టు కల్పించిన కోర్సులు.1.ఎకౌంట్ అసిస్టెంట్ బికాం పాస్ అయిన వారు,2.కుంప్యూటర్ ఆర్‌వర్డ్ అసిస్టెంట్ ఇంటర్ పూర్తయిన వారు.3.సోలార్ సిస్టం ఇన్స్టాలైజేషన్,సర్వీసింగ్ ఐటిఐ డిప్లమా పాస్ అయినవారు.4.బ్యూటిషన్ ఫోర్స్ పదవ తరగతి పాస్ అయినవారు.5.సీసీటీవీ రిపేర్,ఎలక్ట్రిషన్ పదవ తరగతి పాస్ అయిన వారు.6.సెల్ ఫోన్ రిపేరింగ్,ఆటోమైబైల్ టు వీలర్ సర్వీసింగ్ పదవ తరగతి పాస్ అయిన వారు.7.బ్యాగు మేకింగ్,టైలరింగ్,ఎంబ్రాయిడరీ పదవ తరగతి పాస్ అయినవారు. పైన తెలిపిన అంశాలలో ఆరు నెలల పాటు శిక్షణ కల్పించబడుతుందని ఈ శిక్షణ హైదరాబాద్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయంలో ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. సమాచారం కొరకు అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్ అంజనేయులకు 9912267973 నెంబర్కు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోగలరు.

## పట్టణ పారిశుద్ధ్యం గణనీయంగా మెరుగుపర్చాలి...



**ప్రజాపక్షం/మంథని:** పట్టణ పారిశుద్ధ్య నిర్వహణను గణనీయంగా మెరుగుపర్చాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలో విస్తృత పర్యటన చేపట్టారు. మంథని మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య నిర్వహణపై సమీక్ష నిర్వహించిన ఆయన మంథని మండలం ఎగ్లాస్‌పూర్ గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల, గద్దలపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం, మంథని పట్టణంలోని ప్రభుత్వ బాల, బాలికల ఉన్నత పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. అదే విధంగా ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారులతో పరిశుభ్రతపై సమీక్షించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ప్రణాళికబద్ధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.పిల్లలకు చదవడం, రాయడం, బేసిక్ మ్యాథ్స్ తప్పకుండా రావాలన్నారు. ఆయా పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వనమహోత్సవ కార్యక్రమం కింద గ్రామాల్లో నాటాల్సిన మొక్కల లక్ష్యంప్రకారం అవసరమైన మేర గుంతల తవ్వకాలు త్వరగా పూర్తి చేయాలని, ఉపాధి హామీ కూలీలకు సకాలంలో చెల్లింపులు చేయాలన్నారు. విద్యుత్, తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమాలో మున్సిపల్ కమీషనర్ మల్లికార్జునస్వామితో పాటు ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు కోతలు, షరతులు లేని రుణమాఫీ అందించాలి : ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో కాలయాపన చేస్తూ రైతులకు షరతులతో కోతలు విధించే పన్నాగం పన్నుతుందని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీల పదవీ కాలం ముగిసిన సందర్భంగా వీరికి సన్మాన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 200 రోజులు గడుస్తున్న మహిళలకు ఉచిత బస్సు మినహా ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నారన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని రానున్న కాలంలో ప్రజలు తిరిగి మిమ్మల్ని గెలిపించుకుంటారని, మీ పని తీరును ప్రజలు మెచ్చుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో అన్ని మండలాల జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ఆస్పిరేషన్ బ్లాక్,సంపూర్ణతా అభియాన్ కార్యక్రమానికి పకడ్బంది ఏర్పాట్లు చేయాలి



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి:** ఆస్పిరేషన్ బ్లాక్,సంపూర్ణతా అభియాన్ కార్యక్రమానికి పకడ్బంది ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.నీతీ ఆయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 6వ తేదీన పెంబి మండల కేంద్రంలో ప్రారంభించనున్న సంపూర్ణత అభియాన్ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,ఆస్పిరేషన్ బ్లాక్,సంపూర్ణతా అభియాన్ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.పెంబి మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించాలని, మండల అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ రూపొందించాలని సూచించారు.రాబోవు మూడు నెలల కార్యాచరణ లక్ష్యాలు,చేపట్టబోవు అభివృద్ధి పనులను గ్రామ సభల ద్వారా ప్రజలకు వివరించాలన్నారు.ఈ నెల 6న (శనివారం) పెంబి మండల కేంద్రంలో ప్రారంభ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు,స్వయం సహాయక సంఘాల మహిళలు,అంగన్వాబి సిబ్బంది,ఏఎన్ఎం,ఆశా కార్యకర్తలు,స్థానిక ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి,సభా వేదిక వద్ద విద్యార్థులచే సంసకృతీ,సంప్రదాయాలు ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలన్నారు.విద్యార్థులకు వ్యాసరచన,డ్రాయింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయాలన్నారు.గతంలో చేపట్టిన అభివృద్ధి పనులు తెలియజేసేలా ఫోటో ప్రదర్శన ఏర్పాటుచేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డీఆర్డీవో విజయలక్ష్మి,డీఈవో రవీందర్ రెడ్డి,డీడబ్ల్యూవో నాగమణి,డీపీవో శ్రీనివాస్,జెడ్పీ సీఈవో గోవింద్,డీఎంహెచ్ వో ధనరాజ్,జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్,పెంబి అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరించిన విజయభాస్కర్

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** ఎంపీపీల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశానుసారం మండల ప్రత్యేకాధికారుల నియామకం చేపట్టింది. ఇందులో భాగంగా నిజాంసాగర్ మండల ప్రత్యేకాధికారిగా అగ్రికల్చర్, సెరికల్చర్ అధికారి విజయభాస్కర్ నియామకమయ్యారు. ఈ మేరకు ఆయన గురువారం రోజున ఎంపీపీ కార్యాలయంలో పదవీ భాద్యతలు చేపట్టడం జరిగింది. ఆయనకు మండలస్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులు సైతం అభినందనలు తెలియజేశారు.

## దీపాదాస్‌మున్షీని కలిసిన జుక్కల్ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** దేశరాజధాని నగరం ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జీ దీపాదాస్‌మున్షీని జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతా రావు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జుక్కల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న ప్రాధాన్యత, నియోజకవర్గ ప్రజలు తనపై చూపిస్తున్న ఆధరాభిమానాలను వారు దీపాదాస్‌మున్షీతో వివరించారు. రాష్ట్ర రాజకీయ పరిణామాలు, ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై సుధీర్ఘంగా చర్చించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం తదితర అంశాలను గురించి చర్చించారు.

## మరమ్మతుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని కలెక్టర్‌కు ఫిర్యాదు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** రేగడిమద్దికుంట, దుబ్బపల్లి గ్రామలలో ప్రభుత్వ పాఠశాలలకు చేపిస్తున్న మరమ్మత్తుల్లో నాసిరకం మెటిరియల్ వాడుతున్నారుఅని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మల్యాల సంజీవ్ గౌడ్ జిల్లా కలెక్టర్ శ్రీ హర్షకు ఫిర్యాదు చేశారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలు మరమత్తు చేయుటకై మహిళా సంఘాల అధ్యక్షులకు కాంట్రాక్టు పనులు రావటం జరిగిందని ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. ఈ పాఠశాలల మరమత్తు పనులలో నాసిరకం మెటిరియల్ వాడుతు నాసిరకం పనులు చేస్తున్నారు. దుబ్బపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న మరమత్తు పనులలో నాసిరకం మెటిరియల్ వాడుతున్నారు. (ప్రభుత్వ బోరింగ్ హాండ్ పంపుకు) ఉపయోగించే పైపులను అనుమతి లేకుండా వాడారు. ఈ మరమత్తు పనులలో సుల్తానాబాద్ మండల పంచాయతీరాజ్ ఏఈ సతీష్ అండదండలతో నాసిరకం పనులు నిర్వహిస్తు ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేస్తున్నారు అని కలెక్టర్కు ఇచ్చిన ఫిర్యాదుల పేర్కొనడం జరిగిందని, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకొని నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ ను కోరినట్టు మల్యాల సంజీవ్ గౌడ్ తెలిపారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం

**పజాపక్షం/వాంకిడి:** విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా తలపెట్టిన విద్యా సంస్థల బంద్‌లో బాగంగా గురువారం వాంకిడి మండలంలోనీ ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలను విద్యార్థి, యువజన సంఘాల నాయకులు సంపూర్ణంగా బంద్ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు విద్యార్థులు యువకులు నిరసన కార్యక్రమం తెలియజేశారు,ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కోదురుపాక మహేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ మాట్లాడుతూ నీట్ పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరిగాయని, దాని ద్వారా నీట్ రాసిన విద్యార్థులు నష్టపోతున్నారని, ఇది విద్యార్థులకు తీరని నష్టంగా భావించి చాలా మంది విద్యార్థులు మనస్థాపానికి గురైన ప్రభుత్వము దీనిపై స్పందించకుండానే ఫలితాలు ప్రకటించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. నీట్ పరీక్షలను మళ్లీ నిర్వహించి విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలని, నీట్ పరీక్షలో అవకతవకలపై న్యాయ విచారణ జరిపించి సుప్రీంకోర్టు జడ్జితో కమిటీ వేసి నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.